స్కానింగ్ సెంటర్లపై తనిఖీలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 6, (నమస్తే తెలంగాణ): జిల్లాలోని పలు ప్రైవేట్ దవాఖానలపై వైద్య ఆరోగ్య శాఖ తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారి ఎం వసంతరావు ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజలి సిరిసిల్ల, ముస్తాబాద్ దవాఖానలోని స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు చేసి, స్కానింగ్ చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆల్ట్రా స్కానింగ్ సెంటర్లలో మెబైల్ స్కానింగ్ పరీక్షలు నిషేధించినట్లు తెలిపారు. గర్భాధారణ, జన్యు సంబంధమైన గర్భస్థ పిండానికి సంబంధించి కనుగొనడానికి రెండు లేదా ఎక్కువ గర్భ స్రావం జరిగినపుడు మాత్రమే పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కుటుంబంలో ఎవరైనా మానసిక బుద్ధి మాధ్యమం, శరీరవైకల్యం ఉన్నస్థితిలో పరీక్షలు చేయవచ్చన్నారు. ఏవిధమైన సైగలు, ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయరాదన్నారు. అలా తెలియ జేసిన వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, బాలయ్య, బాలచంద్రం పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి


వసతిగృహాన్ని సందర్శిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

సిరిసిల్ల రూరల్, నవంబర్ 6 : విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బాలల హక్కులను కాపాడాలని సీనియర్ సివిల్ జడ్జి రాధికాజైస్వాల్ అన్నారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. వసతిగృహంలోని వసతులపై ఆరా తీశారు. లోక్ అదాలత్ సభ్యుడు చింతోజు భాస్కర్, న్యాయవాది ఆడెపు వేణు, శ్రీనివాస్, మల్లేశం ఉన్నారు.

పెండ్లిళ్ల బుకింగ్‌కు ఆర్టీసీ బస్సులపై చార్జీల తగ్గింపు

ఆర్టీసీ డీఎం ప్రకాశ్‌రావు

కలెక్టరేట్, నవంబర్ 6 : జిల్లాలో పెళ్లిళ్లకు ఆర్టీసీ బస్సును బుక్ చేసుకుంటే భారీ రాయితీని సంస్థ ప్రకటించినట్లు సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ ప్రకాశ్‌రావు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అలాగే దైవదర్శనాలకు, తీర్థయాత్రలకు, విహార యాత్రలకు వెళ్లడానికి కూడా ఆర్టీసీ బస్సులను బుక్ చేసుకుంటే ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో ప్రైవేట్ బస్సు చార్జీల కంటే తక్కువకు తాము బస్సులను 20 శాతం తగ్గింపుతో పంపుతామన్నారు. పల్లె వెలుగు రూ. 68 నుంచి రూ. 52కు, ఎక్స్‌ప్రెస్ రూ.69 నుంచి రూ.62, డీలక్స్ రూ.65 నుంచి రూ.57, సూపర్ లగ్జరీ రూ.65 నుంచి రూ.59 ధరలు సవరించినట్లు వెల్లడించారు. సవరించిన ధరల ప్రకారం.. పల్లె వెలుగుకు ప్రతి 200 కి.మీకు రూ. 12,220, 100 కి.మీ. లోపు పిక్ అండ్ డ్రాప్‌కు రూ. 9350 తగ్గించారన్నారు. సిరిసిల్ల పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. బస్సుల బుకింగ్‌కు 6304171291, 99592 25929 సంప్రదించాలని ఆయన కోరారు.

సర్పంచుల జీవితాలపై చావుదెబ్బ

సిరిసిల్ల టౌన్, నవంబర్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తమ జీవితాలపై చావుదెబ్బ కొడుతోందని మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం.. జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ నిరసన కార్యక్రమాలతో ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో చేపట్టబోయే ఉద్యమాలకు సంబంధించి సామాజిక ఉద్యమకారుల నుంచి సలహాలు తీసుకున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు, మూసి సుందరీకరణకు నిధులు వెచ్చిస్తున్న ప్రభుత్వానికి తమ బిల్లులు చెల్లించాలన్న ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు. బీజేపీ నాయకుడు రవీందర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED HELPERS
jobs Apply Now!
★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All
CHANGE OF NAME
★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

విద్యారంగంపై ప్రభుత్వానికి పట్టింపేది?

- ఇప్పటికే పదుల సంఖ్యలో దురదృష్టకర సంఘటనలు
- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 6: విద్యారంగంపై ప్రభుత్వానికి పట్టింపు కరువైందని.. దీంతో ఇప్పటికే గురుకులాల్లో పదుల సంఖ్యలో దురదృష్టకర సంఘటనలు జరిగాయని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పించిందన్నారు. ఒక్కో విద్యార్థిపై లక్షకు పైగా ఖర్చు చేసి నాణ్యమైన విద్యను అందించిందన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి తన పరిధిలోనే గిరిజన, విద్యాశాఖ, హోంశాఖలను పెట్టుకుని.. కావాలనే గురుకులాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు విద్యాశాఖపరంగా ఎలాంటి సమీక్షలు నిర్వహించ లేదన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో దాదాపు 60మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నా.. సీఎం పరామర్శించకపోవడం దారుణమన్నారు. రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా తిట్లదండకం మానుకుని విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్‌లో బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్‌వీ పట్టణాధ్యక్షుడు షేక్ సిఖిందర్, ఎస్‌కే బాబా, సాయిదీపక్, వలబోజు రమణాచారి, వెంకటరమణ, మణిదీప్, తరుణ్, మోహన్, అశ్వక్ పాల్గొన్నారు.


కళాభవన్‌లో కల్యాణాల మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

భక్తజన సంద్రం.. రాజన్న ఆలయం

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- 30 వేలకుపైగా భక్తుల రాక

దీపాలంకరణ చేస్తున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 6 : రాజన్న ఆలయం బుధవారం భక్తులతో కిటకిటలాడింది. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు చేసి, స్వామి వారి దర్శించుకున్నారు. ఆలయ గర్భగుడిలో భక్తులు అభిషేకాలు చేశారు. సుమారు 30వేలకు పైగా భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సుమారు రూ. 13 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

కనుల పండువలా కార్తీక దీపోత్సవం

కనుల పండువలా కార్తీక దీపోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు.. ఓపెన్ స్లాబ్‌పై సామూహిక కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఆలయ ఏఈవో జయకుమారి జ్యోతి ప్రజ్వలన చేశారు. భక్తులు దీపాలు వెలిగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఏఈవో జయకుమారి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6 : గొల్లపల్లికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అందె సురేశ్ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులు పెంజర్ల మల్లయ్య, అందె దేవయ్యకు మంజూరైన రూ. 27 వేల విలువైన చెక్కులను అందజేశారు. నాయకులు పెంజర్ల నారాయణ, ఏఎంసీ మాజీ వైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, పాశం దేవరెడ్డి, పెంజర్ల దేవయ్య, ఎండీ జబ్బార్, పాటి దేవయ్య, కొండ దాసు, కొండ అంజయ్య, దొంత మనోహర్ ఉన్నారు.

చలో కామారెడ్డి పోస్టర్ ఆవిష్కరణ

వేములవాడ, నవంబర్ 6 : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చలో కామారెడ్డి పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు పిట్టల దేవరాజు మాట్లాడుతూ డిసెంబర్ 1, 2వ తేదీల్లో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే 3వ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. మండల విద్యాధికారి బన్నాజీ, జిల్లా ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీ అజయ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు మారంపల్లి రాజయ్య, కార్యదర్శి ముఖేశ్, వంకాయల లక్ష్మీ రాజం, ఉపాధ్యాయులు ఉన్నారు.

భవనం సకాలంలో పూర్తి చేయాలి

ముస్తాబాద్, నవంబర్ : డీఈ కార్యాలయ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ఈఈ అమరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నామాపూర్‌లో నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయానికి బుధవారం డీఈవో కుమార్‌తో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్ రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఏఈలు, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదుపై అవగాహన

సిరిసిల్ల రూరల్, నవంబర్ 6 ; తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్, ఎలక్టోరల్ పార్టిసిపేషన్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ విద్యార్థులకు ఓటర్ నమోదుతో పాటు ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూపరింటెండెంట్ రమేశ్, ప్రిన్సిపాల్ అంగన్‌వాడీ కార్యకర్తలు బిఎల్‌వోలు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా మల్లేశం

వేములవాడ రూరల్, నవంబర్ 6 : మండలంలోని ఆరెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిలువేని మల్లేశంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియమించిన్నట్లు జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పర్శరాములు మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో అన్యాయమవుతుందన్నారు. బీసీల హక్కుల కోసం పోరడాలని ఆయన కోరారు. అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిబైరగోని గోపి గడౌ, కార్యదర్శి నరేందర్, నాయకులు సర్ఫొద్దీన్, దేవయ్య పాల్గొన్నారు.

65లారీల వడ్లు దళారులపాలు

- రాజన్నపేటలో కొనుగోలు కేంద్రం వైపు చూడని అధికారులు
- నాలుగురోజుల క్రితం వడ్లు కొన్నట్టు హడావిడి

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6: రాజన్నపేటలో 12రోజుల క్రితం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి నేటి వరకు అధికారులు కొనుగోలు కేంద్రం వైపు కన్నెత్తి చూడలేదు. గతేడాది మాదిరిగా ఈ సారి కూడా గ్రామంలో 13వేల క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. ఓ వైపు కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపోవడం.. మరో వైపు అకాల వర్షాలతో రైతులు దళారులను ఆశ్రయించారు. అయితే నాలుగు రోజుల క్రితం పదిరలో వరి ధాన్యం కొనడం లేదంటూ రైతులు కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారిపై నిరసనకు దిగారు. కొందరు అధికారులు రాజన్నపేటకు వచ్చి రైతుల వద్ద నుంచి ధాన్యం కొన్నట్టు ఫొటో దిగారు. ఆ తర్వాత ధాన్యాన్ని అక్కడే కుమ్మరించిపోయారు. దీంతో చేసేదేమీ లేక ఇప్పటి వరకు 65లారీల వడ్లు, దాదాపు 10వేల క్వింటాళ్లు దళారులకు అమ్ముకున్నామని, ఇంకా మరో 3వేల క్వింటాళ్ల ధాన్యం మాత్రమే మిగిలిందని బుధవారం రైతులు ఆవేదనగా తెలిపారు. ఇంకా సన్నరకం వడ్ల కొనడం ప్రారంభించలేదని.. అవికూడా కొంటారో కొనరో అర్థం కావడం లేదని వారు అసహనం వ్యక్తం చేశారు.

రాజన్నపేటలోని కొనుగోలు కేంద్రంలో కొద్దిపాటి ధాన్యం

రాజకీయ ప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

వేములవాడ రూరల్, నవంబర్ 6 : వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో రాజేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు పట్టభద్రులు, టీచర్స్ ఓటర్ నమోదుపై చర్చించిచామన్నారు. ఓటర్ల వివరాలను బూత్ లెవర్ అధికారులు ఈ నెల 13 వరకు వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. జనవరి 6న తుది జాబితా వెలువడుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు నిత్యానందరావు, పొలాస నరేందర్, పీ హన్మాండ్లు, రామస్వామిగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ రజిత, అబ్దుల్ రహీమ్ ఉన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

కలెక్టరేట్, నవంబర్ 6 : పంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వం పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26 వేలు అందించాలని సీఐటీయూ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం వేతనాలకు సంబంధించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నెల నెలా సిబ్బంది అకౌంట్‌లో జమ చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు. ఈ మేరకు బుధవారం సీఐటీయూ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్షా చేపట్టి, అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య, కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు. తెలంగాణ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీనివాస్, మల్లయ్య, మహేశ్, శేఖర్, శ్రీనివాస్, అంజయ్య, నర్సయ్య, లక్ష్మణ్, రవీందర్, రాజు, అనిల్ కార్మికులు పాల్గొన్నారు.

రాజన్న సన్నిధికి చేరుకున్న శ్రీరామయంత్ర రథం..

వేములవాడ టౌన్, నవంబర్ 6 : అయోధ్యలో ప్రతిష్ఠించనున్న శ్రీరామయంత్రంతో వచ్చిన రథం బుధవారం వేములవాడ రాజన్న సన్నిధికి చేరుకుంది. దేశంలో ధర్మస్థాపన కోసం 180 కిలోల పంచలోహాల శ్రీ రామ మహాయంత్రాన్ని నిర్మించి దానిపైన కోట్ల సంఖ్యలో శ్రీరామ మూలమంత్ర జపాన్ని ధారపోసి ఆయోధ్యలో ప్రతిష్ఠించనున్నందున ఆ రథం మధ్యాహ్నం వేములవాడ చేరుకోగా, ఆలయ అధికారులు, అర్చకులు రథంతో వచ్చిన అర్చకులను ఆహ్వానించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బ్రాహ్మణ సంఘం నాయకులు పురాణం రాము, విశ్వహిందూ పరిషత్ నాయకులు కిశోర్, గోపాల్, మధు ఉన్నారు.

పాఠశాలకు ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్ వితరణ

చందుర్తి, నవంబర్ 6 : మండలంలోని ఎన్గల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రాచకొండ నాగలింగం జ్ఞాపకార్థం చేపూరి జ్యోతి-రాజు బుధవారం వితరణ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు కోసం ప్యూరిఫైర్ వాటర్ ప్లాంట్‌ను ప్రధానోపాధ్యాయుడు గుర్రం కృష్ణారెడ్డి అందజేశారు. జ్యోతి-రాజును ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్యూరీఫైర్ వాటర్ యంత్రం దాత చేపూరి రాజు, ప్రధానోపాధ్యాయులు గుర్రం కృష్ణారెడ్డి, ఏఏపీపీ చైర్మన్ అసినిపత్తి శ్యామల, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీతరాణి, మాజీ ఉప సర్పంచ్ జనార్దన్, ఉపాధ్యాయులు గుండి శ్రీలత, వంగ తిరుపతి పాల్గొన్నారు.

నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ

వేములవాడ రూరల్, నవంబర్ 6: మండలంలోని సంకెపల్లి వద్ద మిడ్‌మానేరులో చేపపిల్లలను విడుదల చేయనున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి సౌజన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంకెపల్లి శివారులోని మిడ్‌మానేరులో 70 నుంచి 100 ఎంఎం పొడువున్న చేప పిల్లలు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

చందుర్తి, నవంబర్ 6 : విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి అన్నారు. మండలకేంద్రంలో ఎస్సీ సాంఘిక సంక్షేమ గృహంలో విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు ఈ నెల 1 నుంచి డైట్ చార్జీలు పెంచిందన్నారు. తద్వారా విద్యార్థులకు వారానికి ఐదుసార్లు కోడిగుడ్లు, ఐదుసార్లు పండ్లు అందివ్వడం జరుగుతుందన్నారు, విద్యార్థులు సంక్షేమ వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయిలో రాణించాలి

తెలంగాణ చౌక్, నవంబర్ 6 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే హ్యాండ్ బాల్ పోటీల్లో రాణించి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కరస్పాండెంట్ రాజుకుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు.. సిరిసిల్ల పట్టణంలోని ఇంగ్లిష్ యూనియన్ హైస్కూల్ విద్యార్థి దూస ప్రహర్షిత్ రాష్ట్రస్థాయి హాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థుల చదువుతో పాటు వారి ప్రవర్తనపై దృష్టి పెట్టాలి

ముస్తాబాద్, నవంబర్ 6 : కళాశాలలో చదువుతూ ఇంటికి వచ్చిన విద్యార్థుల చదువుతో పాటు వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రిన్సిపాల్ రఘునందన్‌రావు విద్యార్థుల తల్లిదండ్రులను సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పలు విషయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు 75 శాతం కాలేజీలో హాజరు శాతం ఉండాలని, కాలేజీకి వస్తున్నారా లేదా అనే విషయంపై కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. విద్యార్థి భవిష్యత్‌కు బంగారు బాట వేసేది ఇంటర్ స్థాయి అని విద్యార్థి, తల్లితండ్రులు గమనించాలన్నారు.

ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యత

ఎస్పీ అఖిల్ మహాజన్

అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది, ప్రకన ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 6 : ప్రమాదం జరిగిన వ్యక్తికి వెంటనే ప్రథమ చికిత్స అందించడం సామాజిక బాధ్యతని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్‌లో రోడ్డు ప్రమాదమైనప్పుడు అందించాల్సిన ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై కల్పించిన అవగాహన సదస్సుకు హాజరై, మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స అందక చాలా మంది మృతి చెందుతున్నారన్నారు. ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుందని, ఆ గంట సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చన్నారు. జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ విలేజ్ కమిటీలో భాగంగా జిల్లా ప్రధాన రహదారులకు అనుకొని ఉన్న దుకాణాలు, హోటళ్లు, పంక్చర్‌షాపులు, పెట్రోల్ బంకులు నడిపే వారికీ సీపీఆర్, ప్రథమ చికిత్సపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రోడ్ ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు కాపాడిన వ్యక్తులకు అవార్డులు, రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్‌కు చెందిన రెనే హాస్పిటల్, శ్రీ లక్ష్మీనర్సింహా ఆసుపత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణ, మోగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ యాదగిరి, మధుకర్, రమేశ్ తదితరులున్నారు.

పాఠశాలకు ఎలక్ట్రిక్ బెల్ వితరణ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 6 : వెంకటాపూర్‌కు చెందిన ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల తిరుపతిరెడ్డి అదే గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎల్క్ట్రిక్ బెల్, టైమర్‌ను వితరణగా అందజేశారు. బుధవారం పాఠశాలను సందర్శించి తన వంతు సాయంగా బడి కోసం రూ. 10 వేల విలువైన వస్తువులను అందించినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లంతకుంట, నవంబర్ 6 : విద్యార్థులను సైన్స్ శాస్త్ర విజ్ఞానవ పట్ల అవగాహనచ ఆకర్షితులను చేయడం కోసమే ఈ చెకుముకి పోటీలను నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నాత పాఠశాలలో చెకుముకి పోటీల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 7వ తేదీన నిర్వహిస్తామన్నారు. పాఠశాల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు 21న నిర్వహించే మండల స్థాయిలో పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపి విద్యార్థులకు 28న జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పావని, తిరుపతి, ఉపాధ్యాయులు మహేశ్ చంద్ర, అనిల్‌కుమార్ ఉన్నారు.

అవిశ్వాసంపై డైరెక్టర్‌కు నోటీసులు

ముస్తాబాద్, నవంబర్ 6 : ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డిపై పాలకవర్గం సభ్యులు ఇటీవల జిల్లా సహకార అధికారి రామకృష్ణకు అవిశ్వాస తీర్మాన పత్రం ఇచ్చిన విషయం తెలిసిందే.. కాగా, బుధవారం జిల్లా సహకార బ్యాంక్ అధికారి ఆదేశాల మేరకు.. అవిశ్వాసంపై డైరెక్టర్లకు డీసీవో కార్యాలయ అధికారి నోటీసులు అందజేశారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

బోయినపల్లి, నవంబర్ 6: ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫేడరేషన్ జిల్లా అధ్యక్షుడు బుర్ర క్రిష్ణ ప్రసాద్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో టీఆర్‌ట